'ఖని' సమ్మక్క జాతర కమిటీలో వివాదం

- కోర్టు మెట్లెక్కిన జనగామ సభ్యులు
- మార్చి 1న కోర్టుకు హాజరు కావాలని కమిటీకి నోటీసులు?

కోల్‌సిటీ, ఫిబ్రవరి 26 : జనగామ సమ్మక్క జాతర కమిటీలో చోటు చేసుకున్న వివాదం వెలుగులోకి వచ్చింది. 30 యేళ్లుగా జాతర నిర్వహిస్తున్న కమిటీలో కొద్ది మందికి మాత్రమే ట్రస్టులో సభ్యులుగా అవకాశం కల్పించి మిగతా వారిని కేవలం కాగితాలపైనే సభ్యులుగా చూపిస్తున్న వ్యవహారం చివరకు కోర్టు వరకు వెళ్లింది. మార్చి ఒకటో తేదీన గోదావరిఖని కోర్టుకు హాజరు కావాలని ప్రస్తుతం ఉన్న జాతర నిర్వహణ కమిటీకి నోటీసులు అందినట్లు తెలిసింది. గోదావరిఖని శివారు గోదావరి తీరాన 30 ఏళ్లుగా సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహిస్తున్నారు. మొదట్లో జనగామ గ్రామస్తులు ఈ జాతరను నిర్వహించాలని తలచి అప్పుడు ఒక కమిటీగా ఏర్పడ్డారు. అప్పుడు కమిటీ చైర్మన్‌గా హనుమంత రావును ఎన్నుకున్నారు. మొదట్లో 103 మంది సభ్యులతో జాతర నిర్వహణ కమిటీని నియమించారు. ఒక్కో సభ్యుడి నుంచి రూ.వెయ్యి చొప్పున వసూలు చేశారు. ఐతే జాతర నిర్వహణ ట్రస్టులో కేవలం ఏడుగురు పేరు మీదనే అధికారికంగా రిజిస్ట్రేషన్ చేశారు. మిగతా వారిని సభ్యులుగా మాత్రమే చూపిస్తూ వస్తున్నారు. ఈ ఏడుగురిలో కూడా జనగామ నుంచి కేవలం ముగ్గురిని మాత్రమే తీసుకొని మిగతా నలుగురు గోదావరిఖనికి చెందిన వారిని ట్రస్టులో చేర్చారు. ట్రస్టులో అధికారికంగా తమ పేర్లు కూడా రిజిస్ట్రేషన్ చేయాలంటూ సభ్యులుగా ఉన్న జనగామ గ్రామస్తులు పట్టుబడుతూ వస్తున్నారు. ఈ వివాదం కాస్త బయటకు రావడంతో ఈయేడు నిర్వహణ బాధ్యతలను కమిటీ చైర్మన్, జాతర కార్య నిర్వహణ అధికారికి మాత్రమే ప్రభుత్వం అప్పగించినట్లు తెలుస్తోంది. ఐతే న్యాయం కోసం గ్రామస్తులంతా గోదావరిఖని కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. మార్చి ఒకటో తేదీన విచారణకు హాజరు కావాలని కమిటీకి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

సమ్మక్క జాతర ఆదాయం రూ.48.86 లక్షలు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 26: గోదావరిఖని సమ్మక్క జాతరకు సంబంధించి హుండీ ఆదాయం రూ.48.86 లక్షలు వచ్చినట్లు జాతర కార్యనిర్వహణ అధికారి కాంతా రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈనెల 21 నుంచి 24 వరకు జనగామలో నిర్వహించిన సమ్మక్క జాతరలో భక్తుల నుంచి వచ్చిన కానుకలను గోదావరిఖని సింగరేణి అతిథి గృహం పక్కన ఉన్న సారలమ్మ దేవాలయంలో లెక్కింపు చేపట్టారు. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఈవో లెక్కింపును ప్రారంభించగా ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగింది. ఇందులో హుండీల ద్వారా మొత్తం రూ.29,44, 489లు, టెండర్ల ద్వారా రూ.13,84, 350, టికెట్ల ద్వారా రూ.5,57,670లతోపాటు 1. 800 గ్రాముల వెండి, 12 గ్రాముల బంగారం మొత్తం రూ.48,86, 509లు సమకూరినట్లు వివరించారు. డిజిటల్ స్కానర్‌కు సంబంధించి లెక్కించాల్సి ఉంది.

ప్రత్యేక సమావేశం

జూలపల్లి, ఫిబ్రవరి 26 : ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈజీఎస్ కూలీల సంఖ్య పెంపు, ఇంటి పన్నుల వసూళ్లు, మొక్కల పెంపకం కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. ఇక్కడ ఎంపీడీవో పద్మజ, ఏపీవో సదానందం, టీఏ శ్రీకర్, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- రూ. 26. 49 కోట్లతో పునరాభివృద్ధి పనులకు వర్చువల్‌గా ప్రధాని శంకుస్థాపన

పెద్దపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, ఫిబ్రవరి25: పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులను కోరారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీంలో భాగంగా రూ. 26.49 కోట్ల అంచనా వ్యయంతో పెద్దపల్లి రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి, అధునీకరణ పనులకు ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పెద్దపల్లి జంక్షన్ అధునీకరణకు పెద్ద మొత్తంలో నిధుల కేటాయించాలని కేంద్ర రైల్వే శాఖను కోరారు. అనంతరం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి, పెద్దపల్లి జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, కౌన్సిలర్లు కొంతం శ్రీకాంత్, లైశెట్టి భిక్షపతి, రాజం మహంతకృష్ణ, నూగిళ్ల మల్లయ్య, అమ్రేశ్, సుభాష్, దక్షిణ మధ్య రైల్వే ఏడీఆర్ఎం ఎం గోపాల్ నాయక్, సీనియర్ డీవోఎం కే మణికుమార్, ఏఈఎన్ ఎంబీకే గుప్తా, ఏడీఎస్‌టీఈ లక్ష్మీ నారాయణ, పెద్దపల్లి స్టేషన్ మేనేజర్ ఇస్మాయిల్ ఖాన్, చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ వీ దామోదర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్, సీఐ ఎన్ దేవేందర్, ఎస్ఎస్ఈ ఆలం, నాయకులు ప్రకాశ్, తమ్మడబోయిన ఓదెల యాదవ్, సందనవేని రాజేందర్, సంపత్ యాదవ్, పర్వతాలు, శ్రీకాంత్, సదానందం, తదితరలు పాల్గొన్నారు.

వెలవెలబోయిన సభా ప్రాంగణం

ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. అంతకుముందే ఎమ్మెల్యే మాట్లాడి వెళ్లిపోయారు. ప్రజనుద్దేశించి ప్రధాని మాట్లాడుతున్న సమయంలో ముఖ్య అతిథులు, జనం లేక సభాప్రాంగణం వెలవెలబోయింది. శిలాఫలకాన్ని కౌన్సిలర్లు,అధికారులు ఆవిష్కరించారు.

ఉప్పరపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభం

ఓదెల, ఫిబ్రవరి 26: ఉప్పరపల్లి శివారులో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. కొలనూర్-పెద్దపల్లి స్టేషన్ల మధ్యన ఎల్‌సీ గేట్ 35ని తొలగించి రూ. 7.34కోట్లతో అండర్ పాస్ నిర్మించారు. రైల్వే శాఖలో కాలానికి అనుగుణంగా ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు కరీంనగర్ ఏడీఈఎన్ సమీర్‌కుమార్ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ కార్యక్రమంలో భాగంగా రైల్వేలపై కొలనూర్ హైస్కూల్ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కాగా ఈ బ్రిడ్జి వలన కలుగుతున్న ఇబ్బందులను తీర్చాలని మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఎంపీపీ కునారపు రేణుకాదేవి, సుల్తానాబాద్ సీఐ జగదీశ్, పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి, ఎంపీడీవో తిరుపతి, ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్, హెచ్ఎం యేసుదాస్, మాజీ సర్పంచ్ పల్లె ఓదెలు, ఏనుగుల సదయ్య, రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మార్చి 1న రక్తదాన శిబిరం

గోదావరిఖని, ఫిబ్రవరి 26: తలసేమియా చిన్నారుల సహాయార్థం పరికిపండ్ల నరహరి జన్మదినం సందర్భంగా మార్చి ఒకటో తేదీన రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు 32వ డివిజన్ కార్పొరేటర్ ఐత శివకుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. తలసేమియా చిన్నారులకు ప్రతి 15 రోజులకోసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుందని తెలిపారు. సకాలంలో రక్తం అందక ఎంతో మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదానం చేసి వారిని ఆదుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ధర్మారం,ఫిబ్రవరి26: మండల కేంద్రంలోని బీసీ కాలనీ నుంచి గంగాదేవి గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈజీఎస్ నుంచి నిధులు మంజూరు చేయించగా జీపీ కార్యదర్శి లక్ష్మణ్‌బాబు పనులను ప్రారంభించారు.


నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, నాయకులు

బీఆర్ఎస్ నాయకుడు రమేశ్‌కు నివాళి

సుల్తానాబాద్,ఫిబ్రవరి26:సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముత్యం సునీత భర్త, బీఆర్ఎస్ నాయకుడు రమేశ్‌గౌడ్ ఇటీవల గుండె పోటుతో చనిపోయాడు. సోమవారం సంతాప సభ నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, చిరుమల రాకేశ్, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు రఘువీర్‌సింగ్, నల్ల మనోహర్‌రెడ్డి, అయిల రమేశ్, బుర్ర మౌనిక, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మినుపాల ప్రకాశ్‌రావు, సాయిరి మహేందర్, ప్రేమ్‌చందర్‌రావు, మనోజ్, వల్స నీలయ్యతో పాటు పలువురు హాజరై రమేశ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సమస్యలు త్వరగా పరిష్కరించాలి

అర్జీలు తీసుకుంటున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఫిబ్రవరి26: ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలని, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఉద్యోగులందరికీ ఆర్థిక అక్షరాస్యత కల్పిస్తూ, బ్యాంకు, పోస్టాఫీసుల్లో పెట్టుబడి కోసం అందుబాటులో ఉన్న పథకాలను తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడారు. కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, అధికారులకు వైద్య పరీక్షలు నిర్వహించామని, సిబ్బంది పాటించాల్సిన ఆహార అలవాట్లపై న్యూట్రిషన్‌తో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన పోస్టర్, ఆర్థిక అంశాలపై సందేహాలు నివృత్తి చేసే పుస్తకాన్ని కలెక్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, రంగారావు, రంగారెడ్డి, శ్రీనివాసులు, నాగలైశ్వర్, జగన్మోహన్‌రెడ్డి, రవీందర్, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

పొత్కపల్లి పీఏసీఎస్ చైర్మన్, వైస్‌చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

ఓదెల, ఫిబ్రవరి 26: పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్‌చైర్మన్లపై మెజార్టీ డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస నోటీసుపై జిల్లా సహకార అధికారి(డీసీఓ) సోమవారం సంఘ కార్యాలయంలో ఓటింగ్ నిర్వహించారు. చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మద్దెల కమలపై పెట్టిన అవిశ్వాసానికి 10 మంది డైరెక్టర్లు మద్దతు తెలుపుతూ చేయి ఎత్తారు. అవిశ్వాసం నెగ్గినట్లు డీసీవో శ్రీమాల ప్రకటించారు. ఇక్కడ మొత్తం 13మంది డైరెక్టర్లకు గాను గోపరపల్లి డైరెక్టర్, మాజీ సర్పంచ్ బోయిని తిరుపతి యాదవ్ మృతి చెందారు. కాగా మంగళవారం కొత్తగా చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నట్లు డీసీవో తెలిపారు.

కాంట్రాక్టర్ నుంచి డబ్బుల రికవరీకి ఆదేశాలు

ఓదెల, ఫిబ్రవరి 26: కనగర్తిలో సుమారు రూ. 2.50కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో అవకతవకలు జరిగాయంటూ ఆ గ్రామానికి చెందిన చిటికేసి సతీశ్ కుమార్ హైదరాబాద్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో సీఎం కార్యాలయం విచారణకు ఆదేశించారు. పెద్దపల్లి ఆర్‌అండ్‌బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆధ్వర్యంలో విచారణ జరిపారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించలేదని నిర్ధారించారు. కాంట్రాక్టర్ జేఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ నుంచి రూ. 5,79,224 లక్షలు రికవరీకి ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఫిర్యాదుదారుడు సతీశ్ విలేకరులకు తెలియజేశారు. కాగా ఎక్కువ మొత్తంలో అక్రమాలు జరుగగా, అధికారులు తక్కువ మొత్తంలో రికవరీకి ఇచ్చినట్లు ఆరోపించారు. ఈ విషయంలో కలెక్టర్ లోతుగా విచారణ జరిపించాలని కోరారు.

కట్టెల కోసం అడవికి వెళ్లిన యువకుడి మృతి

మేడి రాజు(ఫైల్)

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి26: కట్టెల కోసం అడవికి వెళ్లిన యువకుడిపై చెట్టు మండ మీద పడడంతో చనిపోయాడు. వివరాలిలా ఉన్నాయి. వెన్నంపల్లి గ్రామానికి చెందిన మేడి రాజు (35) పొయిల కట్టెల కోసం గ్రామ శివారులోని గుర్రాల గండి వద్దకు వెళ్లాడు. అక్కడ కట్టెల కోసం చెట్టు కొడుతుండగా ప్రమాదవశాత్తు మండ విరిగి అతనిపై పడింది. ఈ ప్రమాదంలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం రాజు ను పెద్దపల్లికి తరలించగా,డాక్టర్ పరీక్షించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య మేడి స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఆనందం తెలిపాడు.

వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ కృష్ణ

చోరీ ఘటనలో ఇద్దరి అరెస్టు

ధర్మారం,ఫిబ్రవరి26: దొంగతుర్తిలోని శ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నాలుగు రోజుల క్రితం జరిగిన చోరీ ఘటనలో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ వెల్లడించారు. వారి నుంచి హుండీలు, అందులోని సొమ్ము రికవరీ చేసినట్లు తెలిపారు. ధర్మారం ఠాణాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి సీఐ ఆర్ కృష్ణ, స్థానిక ఎస్ఐ టీ సత్యనారాయణతో కలిసి ఏసీపీ వివరాలు వెల్లడించారు. ఓదెల మండలం ఉప్పరపల్లికి చెందిన మానుపాటి రాజు(47),మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా పొంభూర్ణ గ్రామానికి చెందిన ఉమేశ్ దిగంబర్ పులివార్ (19) జల్సాలకు అలవాటు పడ్డారు. సులభంగా డబ్బు సంపాదించేందుకు చోరీలను ఎంచుకున్నారు. గతంలో పెంపకం పందుల చోరీ ఘటనలో మానుపాటి రాజుపై పెద్దపల్లి ఠాణాలో కేసు నమోదైంది. రాజు,ఉమేశ్ కలిసి ఈ నెల 23న రాత్రి దొంగతుర్తిలోశ్రీ లక్ష్మీ గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం గుడి తలుపులు పగుల గొట్టారు. అందులోని రెండు హుండీలను ఎత్తుకెళ్లి, గ్రామ శివారులోని ఓ ప్రదేశంలో దాచి పెట్టి వెళ్లి పోయారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. గ్రామ శివారులో దాచిన రెండు హుండీలను సోమవారం ఉదయం టీవీఎస్ ఎక్సెల్ పై తరలిస్తుండగా ఎస్ఐ సత్యనారాయణ, పీసీలు రాజు, ప్రభాకర్,సతీశ్,రమేశ్ పట్టుకొని హుండీలను స్వాధీనం చేసుకున్నారు. అందులోని డబ్బులు లెక్కించగా రూ.20,063 సొమ్ము ఉన్నట్లు ఏసీపీ వివరించారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు వెల్లడించారు. చాక చక్యంగా వ్యవహరించి కేవలం మూడు రోజుల వ్యవధిలో చోరీ ఘటనను ఛేదించిన ఎస్ఐ,పీసీలను ఏసీపీ సీఐ అభినందించారు.కాగా చోరీ జరిగిన రోజు కాకి మరణించి ఉండడం, దొంగలు దానిని బలి ఇచ్చారనేది దుష్ప్రచారమేనని తెలిపారు.చోరీ ఘటనకు, కాకి మరణానికి ఎలాంటి సంబంధం లేదని ఏసీపీ స్పష్టం చేశారు.

ఎన్నికల హామీలను నెరవేరుస్తాం

ఎలిగేడు, ఫిబ్రవరి 26: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని రాములపల్లిలో ఉపాధి హామీలతో సీసీ రోడ్ల పనులకు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వరరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుక-రాజనర్సయ్య, సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ కొండ తిరుపతిగౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్షల భయం వీడాలి

కోల్‌సిటీ, ఫిబ్రవరి 26: విద్యార్థులు పరీక్షల భయ వీడి ప్రణాళికబద్ధంగా చదవాలని రిటైర్డు ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి సూచించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కండేయ కాలనీలో టెన్త్ విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. ఆయన ముఖ్యతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. పరీక్షల భయం వీడితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. క్లబ్ అధ్యక్షురాలు లయన్ తానిపర్తి విజయలక్ష్మి సెక్రెటరీ కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, లయన్ తిలక్ చక్రవర్తి, ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఓసీపీ-3లో ఈపీ గ్రీజర్ హెల్పర్స్‌కు పరీక్ష

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 26 : సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో ఓసీపీ-3 బేస్ వర్క్‌షాప్‌లో హెచ్ఈఎంఎం మజ్దూర్‌గా పని చేస్తున్న ఇంటర్నల్ ఉద్యోగులకు ఈపీ గ్రీజర్ హెల్పర్ ఉద్యోగోన్నతి ఎంపికకు సోమవారం పరీక్ష నిర్వహించారు. బేస్ వర్క్‌షాప్ కార్యాలయంలో 22 ఈపీ గ్రీజర్ హెల్పర్ పోస్టులకుగాను 32మంది దరఖాస్తు చేసుకున్నారని యాజమాన్యం తెలిపింది. దరఖాస్తుదారులందరూ పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. హెచ్ఈఎంఎం మజ్దూర్‌గా ఐదేళ్ల అనుభవం ఉన్న అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని వివరించారు. ఏరియా ఇంజినీర్ నర్సింహరావు, డీజీఎం(ప) రాజేంద్రప్రసాద్, ప్రాజెక్టు ఇంజినీర్ రాజాజీ, డీవైఎస్ఈ శ్రీధర్, డీవైపీఎం వేణుగోపాల్ పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపిక

జూలపల్లి, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలోని 'జూపిటర్' ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో సీనియర్ లెవల్-2 విభాగంలో ఐదో తరగతి విద్యార్థి బొంగాని శ్రీకాంత్ చాంపియన్‌గా నిలిచాడు. స్టార్ జూనియర్స్ లెవల్-3 విభాగంలో రెండో తరగతి విద్యార్థి ఒడ్నాల శ్రీనిజ రెండో స్థానంలో నిలిచింది. రాష్ట్ర వ్యాప్తంగా 385 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. మార్చిలో పుణెలో జాతీయస్థాయి పోటీలు ఉంటాయని విశ్వం అబాకస్ సీఈవో రవిచరణ్ తెలిపారు. రవిచరణ్‌తోపాటు, ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్‌రావు, పాఠశాల కరస్పాండెంట్ అందె కుమారస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి, ఫిబ్రవరి26: మంథని మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రామగిరి మండలం జల్లారం మాజీ సర్పంచ్ జగన్నాథుల హరీశ్ కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగామాట్లాడారు. మంథని మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 314లోని 23 గుంటల ప్రభుత్వ భూమిని కౌన్సిలర్ కుర్ర లింగయ్య ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని ఆరోపించారు.

వైభవంగా లక్ష్మీనంబూలాద్రి రథోత్సవం

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి 26 మండలంలోని దేవునిపల్లిలో శ్రీ లక్ష్మీ నంబులాద్రి స్వామి ఆలయంలో సోమవారం ఉదయం రథోత్సవం నిర్వహించారు. అర్చకులు కొండపాక రామాచార్యులు, సత్యనారాయణచార్యులు, వెంకటాచార్యులు, కాండూరి వాసు పూజలు చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ అట్ల కుమార్ ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, కేడీసీసీబీడైరెక్టర్, చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్‌రావు, నాయకులు ఉన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

కమాన్‌పూర్, ఫిబ్రవరి 26 : సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ రాచకొండ లక్ష్మి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు ప్రగతి నివేదికలను వెల్లడించారు. ఎంపీడీవో ఉమేశ్, తహసీల్దార్ ఆరీఫుద్దీన్, ఎంపీటీసీలు బోనాల వెంకటస్వామి, కోలేటి చంద్రశేఖర్, గొడిసెల ఉమ పాల్గొన్నారు.

సీడీపీవో అక్రమాలపై ఆర్జేడీ విచారణ

'నమస్తే'కథనానికి స్పందన

మంథని : వివరాలు సేకరిస్తున్న ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీబాయి

మంథని, ఫిబ్రవరి 26: మంథని సీడీపీవో అక్రమాలపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి సోమవారం విచారణ జరిపారు. ఈ నెల 23న 'పని చేయకున్నా సూపర్‌వైజర్‌కు జీతం చెల్లింపు' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. దీంతో సీడీపీవో కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఆర్జేడీ విచారణ జరిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయంలో సూపర్‌వైజర్లు, సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు. రికార్డులను పరిశీలించారు. సూపర్‌వైజర్ స్వరూప జనవరిలో విధులకు హాజరు కాక పోయినా జీతం చెల్లించారని ఫిర్యాదులు రావడంతో పాటు పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. పూర్తి నివేదికను రాష్ట్ర కమిషనర్‌కు అందజేస్తామని వివరించారు. ఐసీడీఎస్ కార్యాలయంలో ఏళ్ల తరబడి అవినీతికి పాల్పడుతున్న సీడీపీవోపై ఇటీవల డీటీడబ్ల్యూ, తాజాగా ఆర్జేడీ విచారణ చేపట్టడం చర్చనీయాంశంగా మారింది.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ముత్తారం, ఫిబ్రవరి 26: మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గోదావరిఖని సీడీపీవో స్వరూపరాణి సోమవారం తనిఖీ చేశారు. మంథని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న స్వరూప విధులకు హాజరు కాకపోయినా జీతం తీసుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తడంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జాన్సీ లక్ష్మీబాయి విచారణ జరిపారు. ఆమె సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహించిన అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

సింగిల్ విండో చైర్మన్‌కు సన్మానం

పీఏసీఎస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ముత్తారం, ఫిబ్రవరి 26: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముత్తారం పీఏసీఎస్ నూతన చైర్మన్ అల్లాడి యాదగిరి రావును సోమవారం సన్మానించారు. మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు ఉపాధి హామీ నిధుల నుంచి రూ. 6 కోట్లు మంజూరు చేయించగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చ